

మిడ్ నైట్ మర్డర్
టెంపోరావ్

మెరీనా కాంటీన్ రూఫ్‌గార్డెన్ మీద రంజిత్ కుర్చీలో కూర్చున్నాడు. ఆమ్లెట్స్, చికెన్ బిరియానీ; కస్టర్డ్ కె రా ఆర్డరిచ్చాడు దూరంనించి సముద్ర కెరటాల హోరు లీలగా వినిపిస్తోంది. పిల్లలు ఇసుకలో పరుగెడ్తూ అరుస్తున్నారు అతనికి సమీపంలో అనేకమంది టేబుల్స్ చుట్టూ కూర్చుని అవీ ఇవీ తింటున్నారు.

రంజిత్ సిగరెట్ వెలిగించాడు రాత్రి పదకొండింటికి మరో అయిదు గంటలు టైముంది. హోటల్ బాయ్ ప్లేట్లను టేబుల్‌మీద పెట్టాడు. అతను మధ్యమధ్య సిగరెట్ పీలుస్తూ ఆకలితో తింటున్నాడు. చీకటిపడింది, రూఫ్‌గార్డెన్‌కి ఉన్న లైట్లు దేదీవ్యమానంగా వెలుగుతున్నాయి.

రంజిత్ పొడుగ్గా పచ్చగా ఉంటాడు. కండలు తిరిగిన శరీరం వైట్ పాంట్, వైట్ కోటు ధరించాడు. తలమీద ఫెల్ట్ హాట్ ఉంది. కాలర్‌కి రెడ్ టై వేళ్ళాడుతోంది. పాయింటెడ్ షూష్, క్రీప్ సోల్స్.

అరగంట దాటింది. హోటల్‌బాయ్ దగ్గరికొచ్చాడు.

"బిల్!" అన్నాడు రంజిత్.

బాయ్ బిల్ పట్రాడానికి వెళ్ళిపోయాడు. రంజిత్ నలువైపులా చూస్తున్నాడు. విచిత్రమైన మనుషులు. ఈ రోజుల్లో హోటల్లో తినడం అందరికీ అలవాటైపోయింది. నిమిషాలు గడుస్తున్నాయి.

సమీపంలో మరో టేబుల్ వెనక కూర్చున్న సంజీవి హోటల్ బాయ్ తన కిచ్చిన బిల్లుచూసి ఉలిక్కిపడ్డాడు. అయిదు రూపాయల ముప్పైపైసలు! ఇంత బిల్లు ఎలా అయింది? తాను కొద్దిగా తిన్నాడు. సంజీవి హోటల్ బాయ్‌ని పిలిచాడు. హోటల్ బాయ్ అతని చేతిలోని బిల్లును తీసుకుని నవ్వుకుంటూ దగ్గరలో ఉన్న రంజిత్‌కి బిల్లు నందించాడు. అతని కిచ్చిన బిల్లు తీసుకుని సంజీవి కిచ్చాడు

"బిల్స్ తారుమారయ్యాయి సార్," అన్నాడు బాయ్ రంజిత్‌తో. సంజిత్ సమీపంలో కూర్చున్న సంజీవివైపు చూశాడు. ఆశ్చర్యంతో విజిల్ వేశాడు. అచ్చంగా తన పోలికే! వైట్‌సూట్ ధరించాడు. సన్నటి మీసాలు, అమెరికన్ క్రాపు. ప్రకృతి ఒక్కోసారి ఇద్దరు వ్యక్తులను ఒకేవిధంగా సృష్టించి లోకంలోకి వదుల్తుంది.

సంజీవి మేడ మెట్లు దిగుతున్నాడు. కొంచెం దూరంలో రంజిత్ అతడ్ని అనుసరించాడు. హోటల్ ముందు ఎన్నో కార్లున్నాయి సంజీవి పేవ్‌మెంట్ మీద నడుస్తున్నాడు. రంజిత్ అడడ్ని కొంచెం దూరంలో వెనుకనే వెంబడిస్తున్నాడు. సంజీవి రోడ్డు దాటాడు. ఆ ప్రాంతంలో వీధి దీపం బల్బు పగిలిపోయింది. అర్ధ చీకటిగా ఉంది. రంజిత్ తోసుకుంటూ ముందుకెళ్ళాడు. సంజీవి అతని వైపు విచిత్రంగా చూశాడు.

"ఐయామ్ సారీ, వెనుకనించి కారు దూసుకొస్తోంది" అన్నాడు రంజిత్.

"డోన్ట్‌బాదర్" అన్నాడు సంజీవి.

"మీరేం చేస్తున్నారు?" అడిగాడు రంజిత్.

"ఉద్యోగంకోసం అన్వేషిస్తున్నాను."

ఇద్దరి కంఠాల్లోనూ కొద్దిగామార్పుంది.

"మా కంపెనీలో ఖాళీలున్నాయి. మీ అడ్రస్ చెప్తేవాళ్ళను మీకు ఉత్తరం రాయమంటాను" అన్నాడు రంజిత్.

"నేను మా అక్కయ్య ఇంట్లో ఉంటున్నాను. నంబర్ 10 సలీమ్ స్ట్రీట్, మద్రాసు-4" అన్నాడు సంజీవి.

"హేపీ టు మీట్ యు పనుంది గుడ్ నైట్!" అని రంజిత్ గబ గబా అడుగులేశాడు. వెనుకనుంచి ఖాళీటాక్సీ వస్తోంది. చప్పట్లు కొట్టి ఆపాడు. టాక్సీలో దూరి తలుపు మూశాడు.

"టీ నగర్ పద!"

టాక్సీ జోరుగా వెళ్తోంది. రంజిత్ తన రేడియం డయల్ వాచ్ చూశాడు. టైమ్ ఏడు దాటింది. కాలచక్రం వేగంగా తిరుగుతూ ఉంటుంది మరో నాలుగ్గంటల్లో అంతా పూర్తవుతుంది. తను ధైర్యంగా సంచరించాలి. తెలివిగా అడుగులెయ్యాలి.


రాత్రి పదీ నలభై అయిదు దాటింది. హోటల్ బుహారీ ముందున్న అంబాసిడర్ కారు వైపు రంజిత్ నవ్వుతూ చూశాడు. ఇగ్నిషన్ తాళం చెవి కారులో ఉంది. కారులోంచి ఒక యువకుడు, యువతి హుషారుగా దిగి హోటల్ మెట్లెక్కి అదృశ్యమయ్యారు. రంజిత్ నలువైపులా చూశాడు. అనేకమంది పేవ్‌మెంట్ మీద నడుస్తున్నారు. ఒక ముష్టాడు, "గుడ్డివాడ్ని, బిచ్చం వెయ్యండి," అని అరుస్తున్నాడు. పొట్టకోసం ఈ ముష్టాళ్ళు ఎన్నో వేషాలు వేస్తారు. రంజిత్ చటుక్కున స్టీరింగ్ వీల్ వెనక కూర్చుని తలుపు మూశాడు. కార్ని స్టార్ట్ చేసి ముందుకు పోనిచ్చాడు.

పట్నంలో పక్కవాడి కేమైనా ఎవరూ పట్టించుకోరు! ఎవరికివారే ఈ లోకం, ఎవరూ రారు నీకోసం, తను విన్న పాటేదో అతని మెదడులో మెదిలింది. హోటల్ మిలన్ ముందుగా అతను కారాపాడు, కోటు జేబులోనికి చెయ్యి పోనిచ్చాడు, గబ గబా హోటల్లోకి ప్రవేశించాడు. కాస్సేపట్లో హోటల్ మూసేస్తారు. హాల్ ఖాళీగా ఉంది. ప్రొప్రయిటర్ కుర్చీలో కూర్చుని కౌంటర్ మీదున్న నోట్ల కట్టలను లెఖ్ఖ పెట్టుకుంటున్నాడు. ఈ హోటల్ చాలా పెద్దది. రోజుకు వేలకు వేలు కలెక్షనుంటుంది.

కొంధరు నౌఖర్లు కిటికీ తలుపులను మూస్తున్నారు.

"ఏం కావాలి సార్?"! అని అడిగాడు ప్రొప్రయిటర్.

రంజిత్ జవాబియ్యలేదు. పిస్టల్ కొన




ప్రొప్రయిటర్ కళ్ళ కెదురుగా మెరుస్తోంది. ప్రొప్రయిటర్ చేతులు పైకెత్తాడు. అరవ డానికి నోరు తెరిచాడు. పెదిమలు అల్లల్లాడ తున్నాయి,

"లాల్, శ్యామ్........" అరిచాడు ప్రొప్రయిటర్.

రంజిత్ ట్రిగర్ నొక్కాడు. భయానకంగా చప్పుడయింది. ప్రొప్రయిటర్ వెనక్కి పడ్డాడు. కౌంటర్ మీదున్న నోట్ల కట్టలను రంజిత్ జేబులో కుక్కుకున్నాడు. గుమ్మంవైపు పరిగెత్తాడు. ఇద్దరు నౌఖర్లు ఎదురయ్యారు. తన తోవ కడ్డుగా నిలబడ్డారు. రంజిత్ రెండుసార్లు ట్రిగ్గర్ నొక్కాడు. ఇద్దరూ పక్కకి పడ్డారు. అతను గుమ్మం దాటాడు. రాకెట్ లా వెళ్ళి కార్లో దూరి తలుపులు మూశాడు. కారు దూసుకుపోయింది. పేవ్ మెంట్ మీద నిలబడ్డ ప్రొప్రయిటర్ ఫ్రెండ్ రామన్ కారువైపు భయంతో చూశాడు. నంబర్ని గుర్తించి హోటల్లోకి నడిచాడు హోటల్ నౌఖర్లు ప్రొప్రయిటర్ని చుట్టేశారు.

"ఆ కారు నంబర్ని నేను చూశాను, పోలీసులకి రిపోర్టివ్వాలి,"

"సార్ మీరే ఫోన్ చెయ్యండి" అన్నాడో నౌఖర్.

రామన్ రిసీవరెత్తాడు.

పోలీస్ హెడ్ క్వార్టర్స్ కి ఫోన్ చేశాడు,

"ఇన్ స్పెక్టర్ బాండ్," అందొక గంభీర కంఠం అటువైపునుంచి

"ఇన్ స్పెక్టర్, నా పేరు రామన్, హోటల్ మిలప్ మీద ఎవరో దాడి చేసి ప్రొప్రయిటర్ని షూట్ చేసి, ఇద్దరు హోటల్ నౌఖర్లను కాల్చి డబ్బు పట్టుకుని అంబాసిడర్ కారులో పారిపోయాడు. కారు నంబర్ M S Y 543201, ఆ కారు కోసం వెంటనే వెతకమని మీ పాట్రిల్ వాన్స్ కి వైర్లెస్ లో వార్త పంపండి, మీరు ఎవర్నేనా ఇక్కడికి వెంటనే పంపండి" అని రామన్ రిసీవర్ని పెట్టేశాడు.

రంజిత్ హబిబుల్లా రోడ్ ప్రాంతంలో అంబాసిడర్ కారు నాపాడు. రోడ్డు నిర్మానుష్యంగా ఉంది, స్టీరింగ్ వీల్ని జేబు రుమాలుతో తుడిచాడు, కారు తలుపును గొంరరగా శుభ్ర పరిచాడు. గబగబా రోడ్డమ్మట అడుగు వేశాడు, తిరుమలై పిళ్ళై రోడ్డు చేరుకున్నాడు, ఆకాశంలో అర్ధ చంద్రుడు. నక్షత్రాలు మినుకుమినుకు మంటున్నాయి, వెనుక నించి కారు హెడ్ లైట్లు కన్పించాయి, ఒక పోలీస్ వాన్ తన పక్కనించి దూసుకు పోతోంది.

వాన్ అగుతుందేమో అని అతను గాభరా పడ్డాడు, కాని అగలేదు. వెనుకనే మళ్ళా హెడ్ లైట్లు కనిపించాయి. కాళీ టాక్సీ! రంజిత్ చప్పట్లు కొట్టి ఆపాడు. వెనుక సీటు మీద కూర్చుని తలుపు మూశాడు.

"గాంధీనగర్" అన్నాడు డ్రైవర్ లో టాక్సీ శరవేగంగా కదులుతోంది. గాంధీ నగర్ లో అతను టాక్సీ దిగాడు, డబ్బు చెల్లించాడు. కస్తూరిబా నగర్ లో వున్న తన ఇంటి వైపు గబగబా అడుగులేశాడు, ఫ్రంట్ గేట్ తలుపు తెరిచి లోపలకు ప్రవేశించాడు. చిన్న కాంపౌండు చెట్లు, పూల మొక్కలు ధారాళంగా ఉన్నాయి. ముందు గుమ్మం తలుపు మీద తట్టాడు. ఎవరో తలుపు తీశారు. హాల్లో లైటు వెలుగుతోంది

"బాబూ ఇంత రాత్రి దాకా ప్రతి రోజూ ఏం చేస్తూ వుంటావ్?" అడిగిందామె.

'సినిమాకి వెళ్ళానమ్మా" అన్నాడు రంజిత్.

"వడ్డిస్తాను భోజనానికి రా."

"హోటల్లో తిన్నానమ్మా. ఆకలి లేదు. నువ్వెళ్ళి పడుకో."

ఆమె లోపల్నించి తలుపు మూసి గడియలు బిగించింది. తన తల్లి వైపు క్షణకాలం రంజిత్ చూస్తూ వుండిపోయాడు. లోలోపల ఆలోచిస్తూ మేడ మెట్లెక్కాడు


ఒకప్పుడు తన తల్లి వద్ద లక్షలుండేవి. అమ్మ అమాయకురాలు. కారు యాక్సిడెంటులో తండ్రి చనిపోయాడు. ఏకైక

కుమారుడ్ని పెంచుకుంటూ తల్లి వంటరిగా జీవించవలసి వచ్చింది. చుట్టాలూ, మిత్రులూ అమ్మ చుట్టూ చీమల్లా చేరారు. ఆమెకు డబ్బును వృద్ధి జేసేందుకు సలహాలిచ్చారు. అమ్మ బాంకిలో వున్న డబ్బు హారతి కర్పూరంలా హరించి పోయింది! తనకు పన్నెండేళ్ళు వచ్చేసరికి తల్లి చేతిలో చిల్లిగవ్వ లేదు. ఈ ఇల్లు, ఈ ఇంటిమీద అప్పు మిగిలాయి. లోకం మహా చెడ్డది. అమాయకులను పిప్పిపిప్పి చేస్తుంది.

రంజిత్ తన పడగ్గది చేరుకున్నాడు. నోట్లకట్టలను పరుపుమీద పడేశాడు. వాటి పక్కనే రెండు పిస్టల్స్ పెట్టాడు. తన కోటునూ! టై పీ, ఫెల్టు హాట్నీ తీసేశాడు. ఎలక్ట్రిక్ స్టవ్ ప్లగ్గిన అమర్చాడు. కాసేపట్లో స్టవ్ వెలుగుతుంది. గది కిటికీ తలుపులన్నీ మూసాడు. కోటు, ఫెల్టుహాటు, టై మాడి మసి అయ్యాయి. అతను ప్లగ్ తీశాడు. గదిలో పొగ వ్యాపిస్తోంది. బట్టల కాలిన వాసన గదిలో కొడుతోంది. అతను కాలిన మసిని బాత్‌రూమ్ బేసిన్‌లో పోసి టాప్ తెరిచాడు. మసి అంతా కాసేపట్లో మాయమయింది. చేతులు, మొహం కడుక్కున్నాడు. టర్కిష్ తువ్వాలుతో మొహాన్ని తుడుచుకుంటూ పడక గదిలోకి వచ్చాడు. పరుపు వైపు నడిచాడు. డబ్బును లెక్కపెట్టసాగాడు. పదివేలా, అయిదు వందలుంది.

"నాట్ బాడ్ ఫర్ ఏ డే" అనుకున్నాడు తనలో తను. నోట్ల కట్టలను భద్రంగా ఇనప్పెట్టెలో దాచాడు.

సిగరెట్ వెలిగించి లైటు ఆర్పేసి పరుపు మీద వాలాడు. నిద్ర రావడంలేదు. కుసుమ్ ఏం చేస్తూ వుంటుంది? ఆమెకు టెలిఫోన్ చెయ్యగలిగితే! సాధ్యం కాదు. తల్లీ తండ్రి లేస్తారు. ఎవరా ఫోన్ చేశారని ఆమె నడుగుతారు. రంజిత్ ఇటూ




అటూ దొర్లుతున్నాడు.

టెలిఫోన్ మ్రోగింది. లైటు వేసి, రిసీవర్ని అందుకున్నాడు, అటు వైపు కంఠాన్ని వింటూంటే ఆక్సిజన్ పీలుస్తున్నట్టుంది.

"రంజిత్ ఏం చేస్తున్నావ్?" అడిగింది కుసుమ్.

"నిద్ర పట్టక పరుపు మీద ఇటూ అటూ దొర్లుతున్నాను."

"రంజిత్, రేపు సిక్స్ థర్టీ షో సినిమాకి రమ్మన్నావు, నేను రాలేను."

"ఇంత రాత్రివేళ అది చెప్పడానికే ఫోన్ చేశావా?"

"నాకు నిద్ర పట్టలేదు, నీతో మాట్లాడాలనిపించింది."

"అయితే మాట్లాడు."

"నువ్వు కళ్ళ ముందు లేనప్పుడు ఎంతో చెప్పాలనిపిస్తుంది. నీ కంఠం వినేసరికి చెప్పాలనుకున్నదంతా ఎక్కడికో ఎగిరి పోతుంది."

రంజిత్ గంభీరంగా నవ్వాడు.

"మైడియర్, నీ లక్షణాలను బట్టి సందేహం లేకుండా యు ఆర్ ఇన్ లవ్ అని చెప్పొచ్చు."

"ఇటువంటి లక్షణాలు నీలో కనపడ్డం లేదు," అందామె వెటకారంగా.

"కుసుమ్, ఐ టేక్ లైఫ్ ఈజీ నీలా జీవితాన్ని ఏదో బరువుగా మొయ్యను."

"రంజిత్ ఇంకా ఎంతకాలం మనం ఇలా వుండాలి? నిద్రపట్టక నా ఆరోగ్యం చెడిపోతుందని భయంవేస్తోంది. మనస్సులో ముద్రించినట్లు ఇరవై నాలుగ్గంటలూ నువ్వే కనిపిస్తున్నావ్."

"కుసుమ్, నిన్ను పెళ్ళాడ్డానికిభయంగా ఉంది. నా ఎక్స్‌పోర్ట్ వ్యాపారంలో ఇంకా లాభాలు రావడంలేదు. చేతిలో బాగా డబ్బాడితే గాని ప్రేమ నిలవదు!"

"రంజిత్ ఏమిటి నీ మాటలు? నువ్వెలా ఉన్నా, ఏ స్థితిలో ఉన్నా నా ప్రేమ తరగదు."

"కుసుమ్ నీ వయస్సింకా పద్దెనిమిదేళ్ళు దాటలేదు. ఏ ప్రేమకథలో చదివి

వుంటావ్. జీవితంలో ప్రేమకీ, కథల్లో వల్లించే ప్రేమకీ చాలా వ్యత్యాసం ఉంది. ఒక చిన్న కథ చెప్పనా?"

"ప్లీస్ ఆగు. ఏదో చప్పుడవుతోంది" అందామె. అతను నిశ్శబ్దంగా నిలబడ్డాడు. కాస్సేపట్లో ఆమె వచ్చి మళ్ళా రిసీవర్ని అందుకుంది.

"రంజిత్, నాన్న దగ్గు వినిపించింది. లేచేడేమో అనుకున్నాను. ఇప్పుడు నీ కథ చెప్పు."

"మా ఇంటిపక్క ఒకమ్మాయి ఉంది. పేరు జూలియట్. ఎదురుమేడలో ఉండే రోమియోని ఆమె ప్రేమించింది. ఇద్దరూ ఆరు నెలలపాటు పిచ్చిగా బీచికి, సినిమాలకి తిరిగారు, పార్కుల్లో విహరించారు. రోమియోకి ఇంకా ఉద్యోగంలేదు. పెద్దవాళ్ళ నెదిరించి రిజిస్టర్ మారేజి చేసుకున్నారు. ఉత్సాహంగా కాపురం పెట్టారు నెల తిరిగేలోగా ఆమె ఒంటి మీదున్న బంగారం హరించిపోయింది. ఇప్పుడు పొద్దుటే లేచి ఇద్దరూ దెబ్బలాడుకుంటూ ఉంటారు. నిన్న పొద్దుట జూలియట్ అతన్ని వదిలేసి ఇంటికి తిరిగివచ్చింది, అతను తన తండ్రి కాళ్ళమీదపడి చేసిన తప్పును మన్నించమన్నాడు. ఈనాటి ప్రేమ యిలా వుంటుంది!"

"రంజిత్, అందరూ అంతేనంటావా?"

"మానవుల్లో కొద్దిగా తేడాలున్నా చాలా మంది ఒక రకమైన పరిస్థితుల్లో ఒకే విధంగా సంచరిస్తారు. నీ అందాన్ని పొగిడితే నువ్వు ఆనందిస్తావు. ఎవరేనా నువ్వు బాగా లేవంటే నీకు కోపం వస్తుంది. అందరూ అంతే!"

"రంజిత్, లేని పోనివన్నీ చెప్పి నువ్వు నా మెదడును పాడుచేస్తున్నావ్."

"ఐయామ్ సారీ నువ్వు బాగుపడాలనే దృష్టితో ఇదంతా చెప్తున్నాను. రేపు సాయంత్రం నీకోసం బుహారీ ముందు నిలబడి ఉంటాను."

"నేను రాకపోతే, టేకిట్ ఈజీ," అందామె నవ్వుతూ, రంజిత్ రిసీవర్ని పెట్టేసి స్విచ్ నొక్కాడు. గదిలో చీకటిగా వుంది. తముకుంటూ వెళ్ళి పరుపు మీద వాలాడు.

## 3

సంజీవి గాఢ నిద్రలోంచి లేచి కళ్ళు చిట్లించాడు, పరుపువారగా భారతి కూర్చుని ఉంది. అతను మౌనంగా ఆమెవైపు చూశాడు. సన్నగా పొడుగ్గా ఉంది కోల మొహం పెద్దకళ్ళు, పొడుగాటిజడ. ఎర్రటి పెదిమలు. కిటికీలోంచి బాగా కాంతి ప్రసరిస్తోంది.

"మావయ్యా, లే తొందరగా" అర్చిందామె,

"ఏ ఇళ్ళయినా అంటుకున్నాయా?"

"అమ్మా, నాన్న బజారు కెళ్ళారు! ఇంట్లో ఒంటరిగా కూర్చుంటే నాకు తోచడంలేదు."

సంజీవి పరుపు మీదనించి కింద కురికాడు. ఆమెను దగ్గరగా లాక్కుని కళ్ళల్లోకి నవ్వుతూ చూశాడు, ఆమె విదిలించుకుని పరుగెత్తింది. బ్రష్‌కి టూత్‌పేస్టురాసి అతనికి అందించింది, అతను చిరునవ్వుతో ఎటాచ్‌డ్ బాత్‌రూమ్‌లోకి దూరాడు. ఆమె వంటింట్లోకి పరుగెత్తింది!

ఇప్పుడు గదిలోకి బాగా వెల్తురొస్తోంది సంజీవి సోఫాలో చతికిల బడ్డాడు. భారతి గబ గబా గదిలోకి వచ్చింది. కాఫీకప్పును అతని ముందుంచింది.

"కాఫీ చాలా బావుంది" అన్నాడు సంజీవి చప్పరిస్తూ,

"నేనే కలిపాను.!'

"నీచేతిలోతీపి ఇంతఉందని నాకిప్పుడే తెలిసింది" అన్నాడతను,

కాఫీ తాగడం పూర్తిచేసి కప్పును, సాసరును బల్లమీదుంచాడు, ఆమెవైపు తీక్షణంగా చూస్తూ సిగరెట్ వెలిగించాడు ఆమె మీదకు పొగ ఊదసాగాడు.

"మావయ్యా, ఈపాడు సిగరెట్లు మానేయి" అందామె.

"మానేస్తే ఏమొస్తుంది?'!

"నీ నోరు శుభ్రంగా ఉంటుంది. బాగా ఆకలేస్తుంది."

"నా నోరు శుద్ధంగా లేదా?"

"ఏమో, నాకేం తెలుసు!" అందామె పరుగెడ్తూ.

"భారతి, నువ్వు మహ అందంగా వుంటావ్!"

"మొగాళ్ళు మహ పొగడ్తారు."

సంజీవి మాట్లాడకుండా ఆమెవైపు చూస్తున్నాడు.

"మావయ్యా. నీకు వుద్యోగం వచ్చాక...."

"రావాలిగా!"

"వచ్చాక పెళ్ళి చేసుకుంటావ్‌గదూ!"

"నిన్ను పెళ్ళాడనీలే!"

"మావయ్యా మరెవర్నేనా ప్రేమిస్తున్నావా?"

"గాఢంగా ప్రేమిస్తున్నాను."

"ఎవర్ని?"

"ఒకమ్మాయిని."

"ఎవరా అదృష్టవంతురాలు?"

సంజీవి చటుక్కున లేచాడు. టాయిలెట్ టేబుల్ మీదున్న అద్దాన్ని పట్టుకొచ్చి ఆమె ముందుంచాడు!

"భారతీ ఆ అమ్మాయికేసి చూడు!" అన్నాడు నవ్వుతూ.

భారతి కొంటెగా దూరంగా జరిగింది.

"మావయ్యా, నాకు జెలసీ ఎక్కువ. నువ్వు ఏ అమ్మాయితేనేనా మాట్లాడితే నేనూరుకోను."

ఎవరో తలుపును తట్టుతున్నారు. భారతి ముందుగుమ్మంవైపు పరుగెత్తింది

"మావయ్యా ఎక్స్‌ప్రెస్ డెలివరీ వుత్తరం." అందామె.

సంజీవి కవరు వారగా చింపి వుత్తరాన్ని బయటకు లాగాడు. చకచక చదవ

సాగాడు. అతని ముఖంలో సం'ోషం గోచరిస్తోంది.

"ఎవరు రాశారు మావయ్యా?"

"గుడ్ న్యూస్, నాకు వుద్యోగం వచ్చింది."

"ఎప్పటినుంచి వెళ్ళాలి?"

"ఇవాళ ఇంటర్‌వ్యూకి వెళ్ళాలి,

భారతి సంతోషంగా అతని చెయ్యి పట్టుకుంది.

"నీకు వుద్యోగం వచ్చినందుకు అమ్మా నాన్న ఎంతో సంతోషిస్తారు."

"నువ్వు ఆనందించవా?"

"పో మావయ్యా, నువ్వు పిచ్చి ప్రశ్నలు వేస్తూఉంటావ్."

ఇంటిముందు టాక్సీ ఆగింది. టాక్సీ లోంచి భారతి తల్లీ, తండ్రీ సంచీ పట్టుకుని దిగారు.

"అమ్మా. మావయ్యకు ఉద్యోగం వచ్చింది." అర్చింది భారతి.

సంజీవి నవ్వుతూ తనగది చేరుకున్నాడు.

## 4


పన్నెండవుతోంది. ప్రహరీగోడ నున్న రోడ్డు వైపు సంజీవి చూశాడు.

"రంజిత్ అండ్ కంపెనీ, ఎక్స్‌పోర్టర్స్ అండ్ ఇంపోర్టర్స్."

గేటు దాటి అతను లోపలికి వెళ్ళాడు. వీధి తలుపు తెరిచి వుంది. హాల్లో ప్రవేశించాడు. టేబుల్ వెనక కూర్చున్న ఒక గుమాస్తా అతనివైపు ఎగాదిగా చూసాడు. సంజీవి తన ఉత్తరాన్ని అతనికి చూపించాడు. అతడ్ని కూర్చోమనిచెప్పి గుమాస్తా పక్క గదిలోకి వెళ్ళాడు. కాస్సేపట్లో తిరిగి వచ్చాడు.

"మీరు ఆ గదిలోకి వెళ్ళండి' అన్నాడు గుమాస్తా.

సంజీవి పక్కగదివైపు నడిచాడు. స్ప్రింగ్ తలుపు లాగి లోపలకు ప్రవేశించాడు. తలుపు వెనకనేమూసుకు పోయింది.




ఎయిర్ కండిషన్డ్ గదికి చల్లగా ఉంది. మొజాయిక్ ఫ్లోరు మెరుస్తోంది. ఒక వైపున సోఫాలున్నాయి. ఎత్తైన స్టీల్ బీర్వాలు గోడవారగా కన్పిస్తున్నాయి. విశాలమైన గాడ్రెజ్ స్టీల్ టేబుల్ వెనుక అతను కూర్చున్నాడు. క్రితంరాత్రి తనతో మాట్లాడినతను!

"మిస్టర్ సంజీవి, అలా కూర్చోండి అన్నాడు రంజిత్.

సంజీవి కుర్చీలో చతికిలబడ్డాడు, ఎదురుగా కూర్చున్న రంజిత్‌వైపు చూశాడు. సన్నటి మీసాలు, అమెరికన్ క్రాపు. టైట్ పాంట్, సూట్ ధరించాడు. తనకూ అతనికి కావలసినన్ని పోలికలున్నాయి. సంజీవి మొహంలో ఆశ్చర్యం గోచరిస్తుంది.

"మీరు నన్ను చూసి ఆశ్చర్య పోతున్నారు కదూ! నిన్న రాత్రి మెరినా కాన్‌టీన్‌లో మనిద్దరి బిల్లులూ తారుమారయ్యాయి. మిమ్మల్ని చూసి నేనాశ్చర్య పోయాను, అందుకే పనికట్టుకుని మీవెనకే వచ్చి మీతో మాట్లాడాను. మీకు ఉద్యోగం ఇస్తాను. సరిగా పనిచేస్తారా?"

"మీకు తృప్తికరంగా ఉండేటట్టు పని చేస్తాను."

"మాది ఎక్స్‌పోర్టు ఇంపోర్ట్ కంపెనీ మీకు నేనిచ్చేది విచిత్రమైన ఉద్యోగం. నేనప్పుడప్పుడు విదేశాలు వెళ్తుండాలి. అనేక పనులమీద బయట తిరుగుతూ ఉంటాను. అటువంటి సమయాల్లో మీరు నా కుర్చీలో కూర్చుని నాలాగే వ్యవహరించాలి. మరో వ్యక్తి నాలా నటిస్తున్నాడని ఎవరికీ తెలియకూడదు. ఈ రహస్యం మనిద్దరికీ మాత్రం తెలియాలి. మీకు నెలకు అయిదు వందలు జీతం ఇస్తాను."

"పనిలో జేరడానికి నాకు అభ్యంతరం లేదు.', అన్నాడు సంజీవి.

"ఈ ఇంట్లో మా అమ్మ తప్ప మరెవ్వరూ లేరు. ఒక్కోసారి మిమ్మల్ని చూసి ఆమె తన కొడుకనుకోవచ్చు. ఆమెముందు కొడుకులాగే నటించండి."

"నేను చెయ్యవలసిన పనేమిటి?"

"అది మెల్లగా చెప్తాను."

"నాకు అపాయింట్‌మెంట్ ఉత్తరం ఇప్పించండి."

"మిస్టర్ సంజీవి, ఆర్నెల్లపాటు మీరు ఉత్తరం లేకుండా పనిచెయ్యాలి. ఆటుపైన మీ పనిచూసి పర్మనెంట్ చేస్తూ ఉత్తరం ఇస్తాను."

"మీ ఇష్టం."

రంజిత్ కుర్చీలోంచి లేచాడు. అతని దగ్గరగా నడిచాడు.

"మీరు వెళ్ళినా కుర్చీలో కూర్చోండి.

సంజీవి యజమాని కుర్చీలో చతికిలపడ్డాడు. టేబుల్‌మీద మూడు ఫోన్లున్నాయి. రంజిత్ ఆతన్ని పరీక్షగా చూస్తున్నాడు.

"మీరు ఈ కంపెనీల్లో ఉద్యోగం చేస్తున్న విషయం మరచిపోయి కుర్చీలో యజమానిలా కూర్చోవాలి. ఎవరైనా ఫోన్ చెయ్యొచ్చు. నాపేరు రంజిత్. వాళ్ళతో మాట్లాడాలి. వాళ్ళు అడిగే ప్రశ్నలకు సరిగా జవాబులివ్వాలి. ఏం చెప్పాలో తెలియపోతే ఐవిల్ రింగ్ యు బాక్ అంటూ వుండాలి."

"అలాగే."

"మీరు నన్ను ఏమైనా అడగాలా?"

"బయట గుమస్తా వున్నాడు. అతని మనిద్దరం ఒకలా వుంటామని తెలియొచ్చా!"

"అతనికి సరిగా కళ్లు కనిపించవు!" అన్నాడు రంజిత్ నవ్వుతూ.

టేబుల్‌కున్న బజ్జర్ నొక్కాడు. గుమాస్తా తలుపులాగితడుపుకుంటూలోపలకొచ్చాడు.

".సాబ్, పిలుస్తున్నారు." అన్నాడు రంజిత్.

గుమస్తా టేబుల్ ముందు నిలబడి కుర్చీలో కూర్చున్న సంజీవివైపు చూశాడు. సంజీవి పెన్సిల్‌ను చేత్తో ఎత్తిపట్టుకున్నాడు.

"నాచేతిలో ఏముంది?" అడిగాడు సంజీవి.

"పెన్నుసార్."

"నువ్వెళ్ళి నీ కుర్చీలో కూర్చో."

గుమాస్తా బయటకు వెళ్ళిపోయాడు. ఎటాచ్‌డ్ బాత్‌రూమ్ తలుపు తెరుచుకుని రంజిడ్ గంభీరంగా నవ్వుతూ బయటకు వచ్చాడు.

"మన గుమాస్తా కళ్ళు ఎంతబాగా కన్పిస్తున్నాయో కనుక్కు-రా?"

సంజీవి పకపకా నవ్వాడు.

"మిష్టర్ సంజీవి, నేను పనిమీద వెళ్తున్నాను. మళ్ళా ఎప్పుడొస్తానో చెప్పలేను. మీ ఇష్టమొచ్చినప్పుడు మీరు ఇంటికి వెళ్లొచ్చు. నాకు ఆఫీసు టైమింగ్స్ లేవు. మీకు ఏదేనా అడ్వాన్సు కావాలా?"

గత నెలనుంచీ తన బావవద్ద అప్పు తీసుకొని అతను జీవిస్తున్నాడు. బావకి యాభయి రూపాయలు ఇవ్వాలి.

"ఏదేనా ఇస్తే సంతోషిస్తాను."

"ఒకనెల జీతం మీకు అడ్వాన్సుగా యిస్తున్నాను."

అయిదు వంద రూపాయిల నోట్లను సంజీవి ఆత్రంగా అందుకున్నాడు. కోటు లోపల జేబులో దాచుకున్నాడు.

"ఈ పట్నంలో మీవాళ్ళున్నారా?"

"అక్కయ్య, బావ, ఒక్కత్తే కూతురు, వాళ్ళ ఇంట్లో వుంటున్నాను."

"మీ ఉద్యోగం వివరాలు వాళ్ళకుకూడా తెలియకూడదు."

"అలాగే."

"ఏదో ఎక్స్‌పోర్టు కంపెనీలో పని చేస్తున్నట్టూ వాళ్ళతో చెప్పండి, నాలా నటిస్తున్నట్లు ఎప్పుడూ చెప్పకూడదు. అటువంటి దేదైనా జరిగితే మీ ఉద్యోగం వూడుతుంది."

"అలాగే."

"మీకు ఫోన్ వుందా?"

సంజని ఫోన్ నంబరు చెప్పాడు.

"విష్‌యూ గుడ్‌లక్." అని రంజిత గబగబా బయటకు నడిచాడు.

సంజీవి టేబుల్ సొరుగు తెరిచాడు. "కాన్‌ఫిడెన్షియల్" అని ఎర్ర అక్షరాల్లో రాసిన ఫైలుంది. దాన్ని తెరిచి చూశాడు. విదేశీకంపెనీలకు రాసిన ఉత్తరాలకాపీలు ఫైల్లో వున్నాయి. వాళ్లు ఈకంపెనీకిరాసిన ఉత్తరాలుకూడా వున్నాయి. రంజిత్ అండ్ కంపెనీ ఇంకా ఏ వస్తువులనూ విదేశాలకు ఎక్స్‌పోర్ట్ చేయలేదని తెలుస్తోంది. తను చదివిన ఉత్తరాలనుబట్టి ఆమాత్రం గ్రహించాడు సంజీవి.

టెలిఫోన్ మ్రోగింది. రిసీవరెత్తి. "రంజిత్ ఆండ్ కంపెనీ స్పీకింగ్!" అన్నాడు సంజీవి.

"రంజత్ ఏం చేస్తున్నావ్?"

ఎవరీమె? సంజీవ్ ఆలోచిస్తున్నాడు. ఆమె కంఠంలో అధికారం ఉంది.

"నీ ఫోన్ కాల్ కోసం ఎదురు చూస్తున్నాను."

"అరున్నర షోకి టిక్కెట్లు బుక్ చేశావా?"

"రెడీ."

"ఎప్పుడు అరున్నర అవుతుందా అని తహతహలాడుతున్నాను."

"నేనూ అదే స్థితిలో ఉన్నాను." అన్నాడు సంజీవి.

"బై బై !"

"బై బై !" అని రిసీవర్ని పెట్టేశాడతను.

సంజీవి గది నలువైపులా చూశాడు. రంజిత్‌కి బాగా ఆస్తిపాస్తు లుండి ఉంటాయి. యువకుడు. ఎక్స్‌పోర్ట్ వ్యాపారం చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఈ కంపెనీని స్థాపించి ఉంటాడు. టేబుల్ కుడివైపున్న అడుగు సొరుగును అతను చటుక్కున లాగాడు. అందులో ఉన్న వాటిని చూసి ఉలిక్కిపడ్డాడు. అరజజన్ పిస్టల్స్ మెరుస్తున్నాయి. రకరకాల మీసాలున్నాయి. తలమీద పెట్టుకునే విగ్స్ ఉన్నాయి. ఇవన్నీ ఈ సొరుగులో ఎందుకున్నాయి? తను నెమ్మదిగా కనుక్కోవాలి.

## 5

భారతి తల్లితండ్రులతో సహా మిడ్ నైట్ మర్డర్ సినిమాకి వెళ్ళింది. రెండూ యాభై క్లాసులో తల్లి పక్కనే ఆమె

కూర్చుంది. హాలులోని లైట్లు ప్రకా వంతంగా వెలుగుతున్నాయి. ఏద ఇంగ్లీషు పాట వినిపిస్తోంది. హాల్లో ఒ కుర్చీ కూడా ఖాళీగా లేదు. భారతి పక్క ఒక వృద్ధుడు చతికిలబడ్డాడు. ఆమె హా వెనక్కి తిరిగి చూసింది. వెనక రో కూర్చున్న రంజిత్‌ని చూసి ఉలిక్కి పడింది. రంజిత్ పక్కనే వన్నెల విస కర్రలా తయారైన ఒక యువతి ఉం

ఎవరామె? సంజీవి తనతో చెప్పకుండ ఆమెతో ఈ సినిమాకి ఎందుకు వచ్చాడు గబగబా వెనక్కి వెళ్ళి అతన్ని ఎడాపె తిట్టాలనిపించింది.

"అమ్మాయ్ చాక్‌లెట్ తిను," అం తల్లి.

చాక్‌లెట్ తిన బుద్ధి కాలేదు. దాని సంజీవి ముఖంమీదకి విసరాలి. అతని బుద్ధొస్తుంది. తనలాంటి అమాయక ఆడపిల్లల మనస్సులతో ఆడకుం వుంటాడు.

"ఏమిటమ్మా, అలా ఉన్నావ్?" అ గింది తల్లి.

"మావయ్య సినిమాకి వచ్చాడమ్మా.

"ఎక్కడున్నాడు?"

భారతి అతనివైపు చూపించడాని వెనక్కి తిరిగింది, ఆమె మెదడులో మ భావం తలెత్తింది. తల్లికి మావయ్య చూపిస్తే పక్క కూర్చున్న యువతి ఆమె గుర్తిస్తుంది. అతనిమీద అమ్మ చెడ్డ అభిప్రాయం ఏర్పడుతుంది.

"మావయ్య కాదమ్మా, పొరబడ్డాను. అంది భారతి

భారతి పకపక నవ్వింది. హాల్లో లైట్లు ఆరిపోయాయి. తెరమీద ఏవే అడ్వర్‌టైజ్‌మెంట్ ఫిల్మ్స్ న స్తున్నాయి.

కుసుమ్ రంజిత్ చెయ్యి పట్టుకుం అతని వేళ్ళను సున్నితంగా నిమిరింది.

"నాతో ఫోనులో అంత ముభావం మాట్లాడావెందుకు?" అంది కుసుమ్.

"ఎప్పుడు?" అడిగారు రంజిత్.

"మధ్యాన్నం నీకు ఫోన్ చేశానుగా!'

రంజిత్ లోలోపల నవ్వుకుంటూ గ్రహించాడు. తనకు బదులు సంజీవి ఆమెతో మాట్లాడి ఉంటాడు.

"నేను ముభావంగా మాట్లాడేనని ఎందు కనుకుంటున్నావ్?"

"ఏమో, నీ కంఠం అదోలా ఉంది."

"కుసుమ్, ఈ మధ్య సిగరెట్లు ఎక్కువ కాలుస్తున్నాను. అప్పుడప్పుడు నా కంఠం ఎందుకో మారుతుంది."

"రంజిత్, మనం ఈ నెలలో పెళ్ళి చేసేసుకుందాం. ఇంకా నువ్వు ఆలస్యం చేస్తే నాన్న ఏ సంబంధాలో పట్టుకొస్తాడు. పెళ్ళికొడుకు నచ్చలేదని నేను శాశ్వతంగా చెప్తూ ఉండాలి."

"కుసుమ్. నన్ను అపార్థం చేసికోకు. నా ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం బాగా లేదు. నువ్వు ధనవంతుల పిల్లవి. మీ నాన్న నాకెంత ఆస్తుందని అడుగుతాడు ఏం చెప్పను?"

"నాన్నచేత నే నెలాగో ఒప్పిస్తాను."

"కుసుమ్, మరికొంతకాలం మన స్నేహం ఇలాగే ఉండాలి."

రంజిత్ చీకట్లో వేళ్ళతో ఆమె మెడమీద రాశాడు. తనకు సంవత్సరం క్రితం ఆమెతో పరిచయం అయింది. ఆమె పచ్చగా, పుష్టిగా వుంటుంది. చక్కటి దుస్తులు ధరిస్తుంది. ఆమెతో కొంతకాలం పాటు అడాలనిపించింది. రంజిత్ మాటలతో ఆమెని ఉ్రూత లూగించాడు. ప్రేమనే బంధంతో ఇద్దరూ దగ్గరయ్యారు. ఎప్పుడు కలుసుకున్నా ఆమెను రహస్యంగా ఏదో హోటల్‌కి తీసుకుని వెళతాడు. రెండు గంటలపాటు ఆమెను అనుభవించి ఇంటి ప్రాంతంలో దింపేస్తూ ఉంటాడు. ఆమెలో కొత్తదనం లేదు. ఇదంతా ఆమెకు చెప్తే హృదయం పగిలి కుర్చీలో కూలిపోతుంది. కుసుమ్ తన కుర్చీలో దూరంగా జరిగి కూర్చుంది. సినిమా ప్రారంభమైంది. అర్ధరాత్రి ఒక డైమండ్ మర్చెంట్ పడగ్గదిలో భార్య పక్కనే నిద్రపోతున్నాడు ప్రపంచమంతటా పేరు పొందిన గజదొంగ నీళ్ళ పైపమ్మట ఎగబాకి వాళ్ళున్న గది కిటికీని చేరుకున్నాడు. జేబులో ఉన్న బ్యాటరీ ఆపరేటెడ్ స్ప్రింగ్ రంపంతో ఊచలను కోసేశాడు. గదిలోకి దూకాడు. కుసుమ్ ఏదో అడుగుతోంది. రంజిత్ సినిమాలో లీనమై ఆమె మాటలను వినిపించుకోదు.

6

పడగ్గదిలో చీకటిగా ఉంది పెన్సిల్ టార్చి వెలిగింది. టార్చి కాంతిలో ఇనప్పెట్టె కనిపించింది. తాళంచెవులు ఏ తలగడ కిందనో ఉంటాయి. పెన్సిల్ టార్చి పరుపువైపు మళ్ళింది. డైమండ్‌మర్చెంట్‌గాఢనిద్రలో ఉన్నాడు. అతని భార్య శాలువా కప్పుకుని నిద్రిస్తోంది. గజ దొంగ తలగడను మెల్లిగా ఎత్తాడు. తాళంచెవులగుత్తికనిపించింది.కాని డైమండ్ మర్చెంట్ కదులుతున్నాడు. దొంగ పెన్సిల్ టార్చ్ ఆర్పేసి ఊపిరి బిగపట్టి నిలబడ్డాడు. గదిలో ఇప్పుడు చడీ చప్పుడూ లేదు. చీకట్లో తాళం చెవుల గుత్తి మెల్లిగా లాగాడు. అడుగులో అడుగేసుకుంటూ గోడమూలున్న ఇనప్పెట్టెవైపు నడిచాడు. మళ్ళా టార్చి వెలిగింది. తాళం చెవిని లోపలకు పోనిచ్చి అతను బలంగా కుడివైపుకి తిప్పాడు ఉలిక్కిపడ్డాడు. గదిలో నాలుగు బజర్లు మ్రోగసాగాయి. కాంపౌండ్‌లో దూరంనించి బజరు మ్రోగుతున్న శబ్దం విన్పిస్తోంది, గదిలోని లైట్లు వెలిగాయి. దొంగ తనొచ్చిన కిటికీ వైపు పరిగెత్తాడు. డైమండ్ మర్చెంట్ చేతిలో పిస్టల్ ఉంది. దొంగ ఆలోచించలేదు. ట్రిగ్గర్ నొక్కాడు. డైమండ్ మర్చెంట్ అరుస్తూ కింద పడ్డాడు. అతని

పిస్టల్‌వి భార్య అందుకుంది. దొంగ మళ్ళా ట్రిగ్గర్ నొక్కాడు. ఆమె అరుస్తూ భర్త పక్కనే వాలిపోయింది. అతను కిటికీలోంచి బయటకు చూశాడు. కింద కొంచరు నౌఖర్లు పచార్లు చేస్తున్నారు. తనెలాగో బయటపడాలి. బోడిచేతుల్తో పారిపోడం దేనికి? ఇంత తెగించినందుకు తనకు ఫలితం దక్కాలి. అతను గబగబా ఇనప్పెట్టె తెరిచాడు. బజ్జర్లు మ్రోగుతున్నాయి. మూడు బటన్లు ఇనప్పెట్టె పక్కనే అతనికి కనిపించాయి. ఒక బటన్ నొక్కాడు. బజ్జర్లు మ్రోగడం ఆగిపోయింది, లోపలున్న జాంజిబార్ డైమండ్‌ను కోటు లోపలి జేబులో దాచుకున్నాడు. మళ్ళా కిటికీ వద్దకు పరిగెత్తాడు. పడగ్గది నాలుగో అంతస్తులో ఉంది. పైవుమీద కిందకు వెళ్ళడం సాధ్యం కాదు. అతను పడగ్గదిలోంచి బయటకు వచ్చాడు. మేడమెట్లమ్మట గబగబా దిగసాగాడు. ఆఖరి మెట్లు దిగుతూంటే ఎదురుగా ఇద్దరు వ్యక్తులు ప్రత్యక్షమయ్యారు. వాళ్ళిద్దర్ని షూట్ చేసి సమీపంలో ఉన్న గుమ్మం ద్వారా అతను బయటపడ్డాడు. ప్రహరీ గోడవైపు పరిగెత్తాడు. వెనకనించి ఆయగురు నౌఖర్లు తరుముకొస్తున్నారు. పోలీస్ వాన్ అప్పుడే గేట్‌లోంచి లోపలకు దూసుకొస్తోంది. ప్రహరీ గోడమీద గాజు పెంకులున్నాయి. ఈ క్షణంలో తను అంతటికీ తెగించి గోడ దూకాలి. అతను చటుక్కున కోటు తీసి గాజుపెంకులమీద పరిచాడు. కోటుమీద చేతులుంచి అడ్డుగానున్న పెంకుల్ని పట్టుకుని మెల్లిగా పైకి లేచి, కోటుమీద నిలబడి అటువైపుకి దూకాడు. కోటును చేత్తోపట్టుకుని గబగబా పక్క సందమ్మట పరిగెత్తాడు. అప్పుడప్పుడు వెనక్కి తిరిగి చూస్తున్నాడు. అతడ్ని వెంటాడే వాళ్ళకు గాజుపెంకులున్న గోడను దూకేంత ధైర్యం లేక వెనక్కి ఉండిపోయుంటారు. దొంగ లోప జేబును తడిమి చూసుకున్నాడు. వీధి దీపం కాంతిలో జాంజిబార్ డైమండ్‌ను పైకి తీసి చూశాడు. తొమ్మిది రంగుల్లో డైమండ్ బ్రహ్మాండంగా మెరుస్తోంది. డైమండ్‌ని జేబులో పడేసుకుని అతను గబగబా నడవసాగాడు. ఒక హోటల్ ముందు ఓ యువతి అతడ్ని చూసి నవ్వింది. సమీపంలో ఎవ్వరూ లేరు. తన జేబులోని డైమండ్‌ను, రెండు పిస్టల్స్‌ను ఆమె కిచ్చాడు. ఆమె ప్లాస్టిక్ బాగ్‌లో పడేసుకుంది.

"తొందరగా వెళ్ళు. నేను గంటలో వస్తాను," అన్నాడతను.

ఆమె సమీపంలో ఉన్న కాడిలాక్ కారు వైపు నడిచింది, కాడిలాక్ క్షణంలో రోడ్డమ్మట దూసుకు పోయింది.

అతను నవ్వుతూ హోటల్లో ప్రవేశించాడు. ఆర్కెస్ట్రా మ్రోగుతోంది. కొందరు జంటలు రాక్ అండ్ రోల్‌లో లీనమై ఉన్నారు. అతడు కౌంటర్‌వద్ద కెళ్ళాడు.

"విస్కీ అండ్ సోడా" అరిచాడతను. ఒక యువతి గ్లాసును అతని కందించింది. అతను లైటర్‌తో సిగరెట్ వెలిగించాడు. విస్కీ చప్పరిస్తూ డాన్స్ చేస్తున్న జంటల వైపు సూటిగా చూశాడు.

రంజిత్ కథలో నిమగ్నుడై కుసుమ్‌ని మర్చిపోయాడు. ఇప్పుడు డైమండ్ మర్చెంట్ భవనంలో పోలీస్ వాళ్ళు ఏవో పరిశోధనలు సాగిస్తున్నారు.

చటుక్కున హాల్లోని లైట్లు వెలిగాయి. ఇంటర్ వెల్. రంజిత్ తన ఎడం వైపుకు తిరిగాడు. కుసుమ్ కుర్చీలో లేదు. ఆమె ఏమైంది? తన మీద కోపం వచ్చి వెళ్ళిపోయిందా? గబగబా రంజిత్ థియేటర్‌లోంచి బయటకు నడిచాడు, భారతి ఒంటరిగా బయటకు వెళుతున్న అతని వైపు ఓరగా చూసింది.

"అమ్మా, అలా బాత్ రూమ్ కెళ్ళొస్తాను,"

భారతి థియేటర్‌లోంచి బయట కొచ్చింది. కొంచెం దూరంలో గబగబా అడుగు లేస్తున్న రంజిత్ ఆకారాన్ని చూపింది. అతను మెయిన్ గేటు దాటి వెళ్ళిపోతున్నాడు. మావయ్య తన్ని చూసి ఉంటాడు. భయపడి పారిపోతున్నాడు, అనుకుందామె. తొందరగా గేటు వైపు పరిగెత్తింది, కాని అతనితో మాట్లాడే అవకాశం ఆమెకు చిక్కలేదు. రంజిత్ టాక్సీ ఎక్కాడు. టాక్సీ ముందుకు దూసుకు పోయింది.

## 6

ఇంటి ముందు టాక్సీ ఆగింది. భారతి వీధి గుమ్మం వైపు చూసింది. తలుపు తెరిచి వుంది. భారతి టాక్సీలోంచి దిగి గబగబా లోపలికి పరుగెత్తింది, సంజీవి పడగ్గది చేరుకుంది. అతను ఏదో పత్రిక చదువుతున్నాడు. ఎదురుగా నిలబడ్డ భారతిని చూడగానే పత్రికను టీపాయ్ మీద పడేసి సినిమా ఎలా ఉందని అడిగేడు.

"నువ్వూ చూశేవుగా?" అందామె.

అతను ఆశ్చర్యంగా ఆమెను పరికిస్తూ ఉండిపోయాడు.

"నే నెక్కడ చూశాను?"

"మామయ్యా అబద్ధాలాడకు! మా వెనుక వరుసలో నువ్వు కూర్చున్నావ్. నీ పక్కని ఒక యువతి కూడా ఉంది."

సంజీవి ఆమె ముఖాన్ని గమనిస్తున్నాడు. భారతి పళ్లు పటపట కొరుకుతూంది.

"భారతీ! నువ్వు పొరబడ్డావ్. ఎవర్నో చూసి నేననుకున్నావ్, నేను ఆఫీసునుంచి ఏడు గంటలకల్లా ఇక్కడికి వచ్చేశాను"

"మావయ్యా నీ కిష్టం లేకపోతే నన్ను పెళ్ళాడ నక్కరలేదు. అనవసరంగా నా హృదయంతో ఆడకు. ఆడదాని హృదయం చితికితే అతుక్కోదు!"

సంజీవి కుర్చీలోంచి లేచాడు. ఆమె

దగ్గరగా జరిగాడు. ఆమె భుజం మీద చేయి వేశాడు. కళ్ళలోకి తీక్షణంగా చూశాడు.

"భారతీ! నేను ఏ యువతినయినా సినిమాకి వెళ్ళంటే నా తల ఈ రాత్రి వెయ్యి చెక్కలవాలి!"

"తెల్లారాక చూద్దాం!" అంది ఆమె.

"అమ్మాయి!" తల్లి పిల్చింది.

"వస్తున్నా నమ్మా."

"మావయ్యని భోజనానికి రమ్మను" అంది తల్లి.

"నిన్ను మీ అక్కయ్య భోజనానికి రమ్మంటోంది."

"నువ్వు రమ్మంటేగాని నాకు ఆకలి వేయదు."

"ఆ అమ్మాయి ఎవరో చెప్పు!"

సంజీవి ఆలోచించసాగాడు. ఆమె రంజిత్‌ని, ఆ యువతినీ చూస్తుంటుంది. రంజిత్‌ని చూశాక తను సినిమాకి రాలేదంటే నమ్మడం కష్టమే!"

"నేను ఏమీ ఎరగను. ఆ అమ్మాయి ఎవరో నాకేం తెలుసు?"

"భోజనానికి రా మావయ్యా. నువ్వు గూఢచారిగా బాగా రాణిస్తావ్. ప్రాణం పోతున్నా నిజం చెప్పవ్; కాని నిజం దాగదు!" అని భారతి బయటకు నడిచింది


సంజీవి ఆమె వెనుకనే వంట గదిలోకి ప్రవేశించాడు.

రాత్రి పన్నెండయింది. సంజీవి నిద్ర పోతున్నాడు. భారతి తన గదిలోంచి బయట కొచ్చింది! అమ్మ, నాన్న పడుకున్న గది తలుపులు మూసున్నాయి. మెల్లిగా ఆమె మావయ్య గదిలో అడుగు పెట్టింది. లైటు స్విచ్ నొక్కి తలుపులు దగ్గరగా మూసి గడియ వేసింది.

అతని పరుపు మీద కూర్చుని మెల్లిగా తట్టింది. సంజీవి లేచాడు.

"ఏమ్మా?"

"ఆ అమ్మాయి అనుకున్నావా?"




అందామె పరిహాసంగా.

అతను మాట్లాడలేదు. ఆమె వైపు చూస్తున్నాడు.

"నీ వుద్యోగం ఏమైంది?"

"చేరాను."

"ఎంత జీతం?"

"అయిదు వందలు. ఒక నెల జీతం అడ్వాన్స్‌గా ఇచ్చారు."

"అయితే ఇంకేం, ఎంత మంది యువతుల్నేనా సినిమాకి తీసుకెళ్లొచ్చు."

సంజీవి కిందకు దిగాడు. తన పర్సు తెరిచాడు. అయిదు వంద రూపాయల నోట్లు ఆమె కిచ్చాడు.

"భారతీ, నేను ఆఫీసుకి వెళ్ళేటప్పుడు అక్కయ్య యిచ్చిన అయిదు రూపాయల నోటు నా పర్సులో వుంది. నా పర్సులో ఇంకా మూడు రూపాయిలు మిగిలాయి, నేనెలా ఆ అమ్మాయిని సినిమాకి తీసుకెళ్ళి వుంటాను?"

"ఆమె నిన్ను తీసుకెళ్ళిందేమో! డబ్బున్న పిల్లలా వుంది!"

"నీ బుర్ర పాడయింది."

"నిన్ను నా కళ్ళతో చూశాను మావయ్యా!"

"నా పోలికలతో వున్న ఎవర్నో చూసేవేమో!"

"అచ్చంగా నువ్వే."

"అచ్చంగా నాలాగే అతను వుండి వుంటాడు."

"బయట వాళ్ళకు అంత పోలికలు ఉండవ్."

"భారతీ, నీకొక రహస్యం చెప్తాను. ఇది ఎవ్వరికీ చెప్పకు. నాకు ఉద్యోగమిచ్చిన రంజిత్ తన స్నేహితురాల్తో ఆ సినిమాకి వెళ్ళాడు, అతను అచ్చంగా నాలాగే వుంటాడు. మమ్మల్ని పోల్చడం కష్టం, అతని తల్లి నన్ను కొడుకనుకుని మాట్లాడం ప్రారంభించింది."

"ఏం చేశావ్?"

"నవ్వుకుంటూ ఆఫీసు గదిలోకి వెళ్ళిపోయాను."

భారతి అతని వైపు అదోలాచూసింది

"మావయ్యా! అంత పోలికలున్న వ్యక్తులు ఒకేచోట వుండటం మంచిది కాదు."

"అతను నన్ను ఏమీ చెయ్యడులే!"

"ఏమో, ఏ పుట్టలో ఏ పాముందో ఎవరు చెప్పగలరు?" అంది భారతి.

## 7

పదిహేను రోజులు గడిచిపోయాయి. రాత్రి ఎనిమిదైంది. భారతి ఇంట్లో వున్న టెలిఫోన్ మ్రోగింది. ఆమె రిసీ

వర్ని అందుకుంది.

"మిస్టర్ సంజీవి, ఇవాళ ప్లీస్ "

ఆమె గట్టిగా సంజీవిని పిలిచిం . అత న్నొచ్చి రిసీవర్ని తీసుకున్నాడు.

"మిస్టర్ సంజీవి, ఇవాళ రాత్రి కొంత పనుంది, మీరు మెలకువగా ఉండ రా?"

"అవసరం ఉంటే ఉండగలన "

"ఓకె, ఇవాళ రాత్రి పన్నెం ంటికి మైలాపూర్ జిమ్మీ బిల్డింగ్స్ పో ఫీసు ముందు నిలబడండి, అక్కడికి నేన స్తాను. అటుపైన ఏం చెయ్యాలో మీకు చె స్తాను. వైట్ పాంట్, బ్లు కోట్, వైట్ షర్ట్, రెడ్ టై వేసుకోండి. పెల్ట్ హాట్ మీద ఉండాలి. ఈ దుస్తులన్నీ నా గదికి రెళ్ళి తీసుకోవచు." అన్నాడు రంజిత్.

"అలాగే."

సంజీవి రిసీవర్ని పెట్టేశాడు. భారతి అతనివైపు ప్రశ్నార్థకంగా చూసిం ,

"ఏమిటి మావయ్యా?"

"రాత్రి పన్నెండింటికి ఏదో ంది వెళ్ళాలి."

ఆమె అతని చెయ్యి పట్టుకుం

"అంత రాత్రివేళపనేమిటి మా య్యా నా కుడికన్ను అదురుతోంది. నువ్వె ద్దు మావయ్యా"

అతను ఆమె భుజంమీద చెయి వేసి కళ్ళల్లోకి చూశాడు. ఆమె ఎర్రటి దవు లను వేళ్ళతో నిమిరాడు.

"భారతీ, భయపడకు నన్ను వుడు రక్షిస్తాడు. రాత్రి పన్నెండింటికి లా పూర్ జిమ్మీ బిల్డింగ్స్ పోస్టాఫీసు ందు నేనుండాలి. అంతా సవ్యంగాఉంటే న్నెం డున్నర లోపల నీకు ఫోన్ చేస్తాను. ఒకవేళ నేను ఫోన్ చెయ్యకపోతే వ్వు నాకోసం ఏదైనా చెయ్యి."

భారతి అతని రెండు చేతుల్నీ పట్టు కుంది.

* * *

రాత్రి పదకొండున్నర దాటింది, ైట్ పాంట్, బ్లు కోట్ రెడ్ టై ధరించిన రంజిత్ పాండీబజార్‌లో తిరుగుతున్నాడు. ఫెల్ట్ హేట్ కొంచెం కిందకి దింపబడి ఉంది. సిగరెట్ పీలుస్తున్నాడు. విజిల్ వేస్తూ హుషారుగా నడుస్తున్నాడు.

కొంచెం దూరంలో ఒక ఫియట్ కారు కనిపించింది. హన్నప్ప చెట్టియార్ ఆ కారులో వచ్చి, దిగి, ఎదురింట్లో తనుంచు కున్న యువతితో తెల్లారిందాకా కాలక్షేపం చేసి వెల్తూ ఉంటాడని అక్కడి వాళ్ళంద రికీ తెలుసు

రంజిత్ కారువద్దకు నడిచాడు. అద్దాలు మూసిఉన్నాయి. అద్దం తెరిచి లోపలకు చూశాడు. ఇగ్నిషన్ కీ ఎక్కడా కనపడ లేదు. రంజిత్ అద్దాన్ని పగలగొట్టాడు. చెయ్యి లోపలకు పోనిచ్చి హేండిల్ తిప్పాడు. తలుపు తెరుచుకుని లోపల కూర్చున్నాడు. తన జేబులోఉన్న స్పెషల్ స్కెల్టెని కీని లోపలకు పోనిచ్చి రెండు మూడుసార్లు తిప్పిచూశాడు. కాస్సేపట్లో ఇంజన్ స్టార్టయింది. కారు శరవేగంగా పోనిచ్చాడు. డాష్‌బోర్డ్ లైట్లు వెలుగు తున్నాయి. పెట్రోల్ టాంక్ మూడు వంతులు నింపబడిఉంది. తన కారును ఎవరో దొంగిలించారని తెల్లారిందాకా హన్నప్ప చెట్టియార్ గుర్తించడు!

ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్డమ్మట కారు వెళ్తోంది, ఒకచోట రంజిత్ కారాపాడు. అక్కడ అర్ధ చీకటిగా ఉంది. కిందకు దిగాడు. ఎదురుగా ఉన్న భవనంవైపు చూశాడు. రెండతస్తుల మేడ. వాచ్‌మన్ తుపాకీ చేత్తో పట్టుకుని గేటుముందుపచార్లు చేస్తున్నాడు.

రంజిత్ అతనివైపు దూరంనించిచూసి ప్రహరీ గోడపక్కనే వెనుక వైపుకు నడి చాడు. గోడవారగా నిలబడి లోపలకు చూశాడు. భవనంలో ఎక్కడా దీపాలు లేవు, ప్రహరీ గోడపైన గాజు పెంకు లున్నాయి. తనుచూసిన మిడ్‌నైట్ మర్డర్ పిక్చర్‌లోని ఈ సంఘటన గుర్తుకొచ్చింది. అతను కోటు తీశాడు. పెంకుల మీద కప్పాడు. మెల్లిగా పైకిలేచి అటువైపుకు దూకాడు. అక్కడక్కడ చిల్లులుపడ్డ కోటును తొడుక్కున్నాడు. పూలమొక్కల పక్కనించి చెట్లకిందనించి భవనంవైపు గబగబా కదిలాడు.

సేట్ గోల్‌మాల్‌పడగ్గది ఎక్కడుందో తనకి తెలుసు. తను రెండో అంతస్తు చేరుకోవాలి. రంజిత్ కళ్ళు చించుకుని గోడలవైపు చూడసాగాడు. రెండు నీళ్ళ పైపులు కనిపించాయి. పై డాబామీదున్న ఓవర్ హెడ్ టాంకుకు అవి వెళ్తున్నాయి. రంజిత్ పైపులను లాగి చూశాడు. అవి అంత సులువుగా ఊడిపోవు. రెండు పైపుల్నీ పట్టుకుని అతను మెల్లిగా పై కెగబా కాడు. పిట్టగోడమీద నించి డాబా మీదకు ఉరికాడు, క్షణకాలం అక్కడ నిలబడి నలువైపులా చూశాడు. దూరంలో పచార్లుచేస్తున్న వాచ్‌మన్ కనిపిస్తున్నాడు రంజిత్ సిగరెట్ పీలుస్తూ మెట్లవైపు నడిచాడు. సిగరెట్‌ను కిందపడేసి బూటు కాలితో పిండి చేశాడు. మెట్లమ్మట కిందకు దిగాడు. రెండో అంతస్తు చేరుకున్నాడు. నడవమ్మట అడుగులేశాడు. గోల్‌మాల్ పడగ్గది తలుపు మూసి ఉంది. రంజిత్ కిటికీ వద్దకు నడిచాడు. గది లోపలకు చూశాడు. గదికి అటువైపున తలుపు తెరి చుంది. చిన్న బాల్కనీ చేరుకున్నాడు. గది లోపల అడుగుపెట్టాడు.

తలుపు దగ్గరగా మూశాడు. టార్చి వెలిగింది. సేట్ గోల్‌మాల్ ఎత్తైయిన ఫోమ్ బెడ్‌మీద పడుకుని గుర్రెడు తున్నాడు. అతను మూడోభార్య పోయాక పెళ్ళాడిన పద్దెనిమిదేళ్ళ యువతి పక్కనే పడుకునుంది. రంజిత్ ఇనప్పెట్టెను పరిశీ లించాడు! బీర్వాలోని తాళం చెవులను తీశాడు. ఇనప్పెట్టెను తెరిస్తే గంటలు మ్రోగుతాయి. మ్రోగకుండా పెట్టి పక్క

నున్న బటన్ నొక్కాడు. మెల్లిగా తాళం చెవిని లోపలకు పోనిచ్చి తిప్పసాగాడు. పెట్టె తెరవబడింది. టార్చికాంతితో లోపల వెతుకుతున్నాడు.

తెరిచివున్న ఎర్రటి వెల్వెట్ పెట్టెలో చంద్రముఖి డైమండ్ అనేక రంగుల్లో జీవం వున్నట్లు ప్రకాశిస్తోంది! రంజిత్ వెల్వెట్ పెట్టెను మూసి దాన్ని కోటు లోపలి జేబులో దాచుకున్నాడు. ఇనప్పెట్టెకు తాళంవేసి దాన్ని బీర్వాలో దాచాడు. గబగబా గుమ్మంపైపు పరిగెత్తాడు

చటుక్కున గదిలోని లైటు వెలిగింది,

"అగు చేతులెత్తు! కదిలితే చస్తావ్!" అరిచాడు సేట్ గోల్‌మాల్.




రంజిత్ వెనక్కు తిరిగాడు. గోల్‌మాల్ వైపు సూటిగా చూశాడు. పెద్ద బొట్ట, మాంసం ముద్దలు వేళ్ళాడుతున్న ట్టుంది. అతని వొళ్ళు. గోల్‌మాల్ చేతులో పిస్టలు మెరుస్తోంది. రంజిత్ తన చెయ్యినికోటుజేబులోనికిపోనివ్వబోయాడు గోల్‌మాల్ ట్రిగ్గర్ నొక్కేడు. పెగలు కక్కుతూ చప్పుడైంది. రంజిత్ పక్కకు దూకాడు. గుండు తలుపులోకి దూసుకు పోయింది. గోల్‌మాల్ భార్య లేచి భయం కరంగాఅరిచింది. సేట్ వెనక్కు తిరిగాడు. రంజిత్ ఆ క్షణంలో పిస్టల్ని చేతులోకి తీసుకున్నాడు. రెండు సార్లు ట్రిగ్గర్ నొక్కాడు. గోల్‌మాల్, అతని భార్యా నేలమీద వెనక్కు పడ్డారు. రంజిత్ తలుపు తెరిచి బయటకు చూశాడు, వాచ్‌మెన్ తుపాకీ పట్టుకొని లోపలకు వస్తున్నాడు. వాచ్‌మెన్ కింద తిరుగుతుండగా తను బయట పడటం సాధ్యంకాదు. రంజిత్ ఆలోచిస్తున్నాడు. మరికొందరు నౌకర్లు కింద పరిగెడుతున్నారు.

రంజిత్ గబగబా రెండోతలుపు తెరుచుకుని వరమ్మట పరుగెత్తి మెట్లెక్కి డాబా చేరుకున్నాడు. పిట్టగోడదాటి నీటి గొట్టా లమ్మట కిందకు దిగజారసాగాడు. ఎవరో ఫోన్‌లో మాట్లాడుతున్నారు. రంజిత్ కిందకుచూశాడు.గొట్టాలకిందఎవ్వరూలేరు. రంజిత్ కిందకు దూకాడు. చప్పుడైంది. వాచ్‌మెన్. కొందరు నౌకర్లు అటువైపు పరుగెత్తుకొచ్చేరు. రంజిత్ మూడుసార్లు ట్రిగ్గర్ నొక్కాడు. వాచ్‌మెన్ ఇద్దరు నౌకర్లు నేలకూలారు. రంజిత్ గబగబా ప్రహరీగోడవైపు పరుగెత్తాడు. కోటును తీసి గాజుపెంకులమీదకు విసిరాడు. దూరంలో సైరన్ వినిపిస్తోంది. అతను మెల్లిగా పైకిలేచాడు. పోలీస్ వాన్ కాంపౌండులోకి ప్రవేశించింది, కోటు తొడుక్కున్నాడు. మెయిన్ రోడ్డుమీదున్న తన ఫియట్ కారువైపు గబగబా నడిచి వెళ్ళాడు. తనకారు వెనుకనే పోలీస్ జీపుంది. రంజిత్ పక్కకి తిరిగి రోడ్డమ్మట తొందరగానడుస్తున్నాడు. ఫర్లాంగు దూరం వెళ్ళేసరికి ఒక పాత ఫోర్డు కారు కనిపించింది. రంజిత్ దాట్లోకూర్చు తలుపు మూశాడు. స్టార్ట్‌చేసి పోనిచ్చాడు. వెనుక సైరన్ వినిపిస్తోంది. పోలీస్‌వాన్ హెడ్ లైట్లు కనిపిస్తున్నాయి. పన్నెండూ పదైంది.

జిమ్మీ బిల్డింగ్స్‌ముందు రంజిత్ ఫోర్డ్ కారుని ఆపాడు. విజిల్ వేశాడు. సంజీవి తొందరగా కారువైపొచ్చాడు. రంజిత్ పక్కకి జరిగాడు. స్టీరింగ్ వీల్ వెనక సంజీవి కూర్చుని తలుపు మూశాడు.

"మిష్టర్ సంజీవి, కారు తొందరగా పోనియ్యి. యాక్సిలేటరుని అదుక్కు తొక్కు."

"సంజీవి కార్ని శరవేగంగా పోనిస్తు న్నాడు. దూరంలో పోలీస్ సైరను విని పిస్తోంది. పాత ఫోర్డ్‌కారు బీచ్ ప్రాంతంలో నడుస్తోంది. ఎడం వైపున మలుపుంది. "ఎడం వైపుకి కార్ని పోనియ్" అరిచాడు రంజిత్.

రోడ్డు కిటూ అటూ దట్టంగా పొద లున్నాయి. పెద్దపెద్ద పొదలు. హెడ్‌లైట్ల కాంతికి కంకరరోడ్డు కనిపిస్తోంది.

"ఆపు!" అన్నాడు రంజిత్.

ఫోర్డుకారాగింది.రంజిత్ బైటకుదిగాడు. సంజీవి కారులో కూర్చున్నాడు.

"మిష్టర్ సంజీవి: బయటకురా!" అన్నాడు రంజిత్.

* * *

భారతి టేబిల్ మీదున్న క్లాక్‌వైపు చూస్తోంది, పన్నెండున్నర దాటింది.



మావయ్యనుంచి టెలిఫోను రాలేదు.

తను ఏ ప్రమాదంలోనైనా ఇరుక్కు...
దేమో!

భారతి టెలిఫోను వద్దకు నడిచి...
డైరెక్టరీ పేజీలు తిప్పిచూసింది. పోలీ...
హెడ్ క్వార్టర్సు నంబరు తిప్పింది. ...
వర్ని పట్టుకున్న ఆమె చేయివణ...
తోంది.

"ఇన్‌స్పెక్టర్‌బాండ్ స్పీకింగ్!" ఆ...
ఓ కంఠం అటువైపునుంచి.

"ఇన్‌స్పెక్టర్, మా మావయ్య రా...
పన్నెండింటికి మైలాపూర్ జిమ్మీ బిల్డిం...
పోస్టాఫీస్ ముందుకు వెళ్ళాడు. అ...
కంపెనీ యజమాని రంజిత్ అక్క...
రమ్మన్నాడు...."

"నీపేరు?"

"భారతి."

"నీ మావయ్య పేరు?"

"సంజీవి."

"అతనెక్కడ పని చేస్తున్నాడు?"

"రంజిత్ అండ్ కంపెనీ,ఎక్స్‌పోర్టర్స్ అండ్ ఇంపోర్టర్స్. వాళ్ళాఫీసు కస్తూరిబా నగర్‌లో ఉంది. మావయ్యకి ఏదో ప్రమాదం వచ్చుంటుందని భయంగాఉంది. మీరు దయచేసి దర్యాప్తు చెయ్యండి."
నా ఫోన్ నెంబర్ 841387."

ఇన్‌స్పెక్టర్ బాండ్ కుర్చీలోంచి లేచాడు. గబగబా బయటనున్న జీప్‌లో ఎక్కాడు. అయిదుగురు కానిస్టేబుల్స్ జీప్‌లో దూరారు. జీప్ దూసుకుపోయింది.

* * *

సంజీవి రంజిత్‌కి ఎదురుగా నిలబడ్డాడు. రంజిత్ చేతిలో పిస్టల్ మెరుస్తోంది. చంద్ర కాంతిలో రంజిత్ రూపం భయానకంగా అవుపిస్తోంది.

"మిస్టర్ సంజీవీ! నువ్వు ఈ లోకంలో ఒంటరిగా జీవిస్తున్నావ్. నీకు పెళ్ళి కాలేదు. నీలాంటి వాళ్ళు పోతే ఏడవ డానికి ఎవ్వరూ ఉండరు," అన్నాడు రంజిత్ పిచ్చిగా నవ్వుతూ.

"మిస్టర్ రంజిత్, నువ్వు చేసే వ్యాపారం ఏమిటి?" అడిగాడు సంజీవి.

"అదంతా నీ కనవసరం!"

రంజిత్ ట్రిగ్గర్ నొక్కాడు. సం అరుస్తూ వెనక్కి పడ్డాడు. దగ్గర పోలీస్ సైరన్ వినిపిస్తోంది. రంజి జేబురుమాలుతో పిస్టల్ పిడిని తుడిచా దాన్ని మెల్లిగా పట్టుకెళ్ళి సంజీవి వే మధ్య ఇరికించాడు.

వెనక్కి తిరిగాడు. పోలీస్ తనున్న రోడ్డుకి తిరుగుతోంది. రంజి గబగబా చెట్ల మధ్యనించి పరుగె సాగాడు.

"మిస్టర్ రంజిత్. ఆగు! చేతు పైకెత్తు! కదిలితే చస్తావ్!" అరిచా సంజీవి. రంజిత్ వెనక్కి తిరగలే చేతులెత్తాడు. జీపులోంచి పోలీసువా కింద దురికారు. టార్చిలైట్లు వెలిగా ఇన్‌స్పెక్టర్ బాండ్ వాళ్ళిద్దరివైపు గబా నడిచాడు.

"ఇన్‌స్పెక్టర్! నా పేరు సంజీ ఇతను నా యజమాని రంజిత్,"

"మీ గురించి భారతి మాకు ఫో చేసింది." అన్నాడు బాండ్.

రంజిత్‌ని పోలీసువాళ్లు చుట్టేశా సంజీవి చల్లగా ప్రకాశిస్తున్న చంద్ర వైపు చూశాడు. భారతి ముఖం అత జ్ఞప్తి కొచ్చింది.

## 8

ఇన్‌స్పెక్టర్ బాండ్ ఆఫీసు గది హడావిడిగా ఉంది. సంజీవి, భారతి, ఆ తల్లితండ్రులు కుర్చీలో కూర్చున్నా సేట్ గోల్‌మాల్. మేనేజర్ మరో టున్నాడు. రంజిత్ చేతులకు లున్నాయి. ఇన్‌స్పెక్టర్ బాండ్ తన చే లోని వెల్వెట్ అనేక రంగుల్లో మె స్తోంది!

"గుడ్ హెవెన్స్ చంద్రముఖి అన్నాడు బాండ్.

"ఇన్‌స్పెక్టర్, ఈ చంద్రముఖి డైమండ్‌ని గురించి ఈ మధ్య పేపర్లలో బాగా ప్రచారం సాగింది. దీని విలువ కోటి రూపాయలుంటుంది. ఇది చంద్రమండలం నుంచి భూమిమీద ఎప్పుడో ఎక్కడో పడిందని అనేకమంది ఎక్స్‌పర్ట్స్ నమ్ము తున్నారు. అటువంటి డైమండ్స్ ఈ లోకంలో ఎక్కడా దొరకవు.

"బట్ గోల్‌మాల్ ఈ వజ్రాన్ని అరిస్టాటిల్ అమ్మబోతున్నాడు. మరో వారం రోజుల్లో అరిస్టాటిల్ ఇండియాకి వచ్చి ఈ వజ్రాన్ని తీసుకుంటారు. ఎలాగో ఈ వజ్రం మళ్ళా మాకు దొరికినందుకు సంతోషిస్తున్నాం," అన్నాడు మేనేజర్.

"మిస్టర్ దుగాల్, ఈ వజ్రం మీకు దొరికినందుకు సంజీవిని మెచ్చుకోవాలి. రంజిత్‌ని అత నాపకపోతే అతను పారి పోయి ఉండేవాడు. సంజీవి చచ్చిపోయాడని రంజిత్ పొరబడ్డాడు. సంజీవి అచ్చంగా రంజిత్‌లాగే ఉంటాడు. చని పోయిన సంజీవిని చూసి అతనే దొంగని పోలీస్‌వాళ్ళు పొరబడతారని రంజిత్ భావించాడు. ఇద్దరూ ఒకేరకమైన దుస్తులు ధరించారు. ఇలా ఎప్పుడో చెయ్యొచ్చనే ఉద్దేశ్యంతో రంజిత్ సంజీవికి ఉద్యోగం ఇచ్చాడు. సంజీవి అమాయకుడు. కాని ధైర్యశాలి."

"ఇన్‌స్పెక్టర్. చంద్రముఖి వజ్రాన్ని మాకు తిరిగి అందచేసినందుకు మిస్టర్ సంజీవికి మేము లక్ష రూపాయలు బహుమతిగా ఇస్తున్నాం," అన్నాడు దుగాల్.

సంజీవి పక్క కూర్చున్న భారతి వైపు చూశాడు. లోకంలోని నక్షత్రాలన్ని ఆమె కళ్ళలో మెరుస్తున్నాయేమో అని పిస్తోంది. *

